# ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 221 | పేజీలు: 4 | వెల: రూ.3/- | సోమవారం 18 నవంబర్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్




## విశ్వసుందరిగా నిలిచిన డెన్మార్క్ బ్యూటీ

**మెక్సికో, నవంబర్ 17 (ప్రభాత ఉదయం):** మిస్ యూనివర్స్ పోటీల్లో డెన్మార్క్‌కు చెందిన 21 ఏళ్ల విక్టోరియా కెజార హెల్విగ్ విజేతగా నిలిచింది. మెక్సికో వేదికగా జరిగిన మిస్ యూనివర్స్ 2024 పోటీల్లో 125 మంది పోటీ పడగా.. విక్టోరియా విశ్వసుందరి కిరీటాన్ని దక్కించుకుంది. ఆదివారం జరిగిన మిస్ యూనివర్స్ 73వ ఎడిషన్ పోటీల్లో విజేతగా నిలిచిన విక్టోరియాకు 2023 మిస్ యూనివర్స్ షెన్నిస్ పలాసియోస్ విశ్వసుందరి కిరీటాన్ని అలంకరించింది. ఈ మిస్ యూనివర్స్

..మిగతా 2లో

### సీఎం మాటలు కోటలు దాటుతున్నా.. చేతలు మాత్రం

# గడప దాటడం లేదు

## రేవంత్‌పై హరీశ్‌రావు సెటైర్లు



**హైదరాబాద్, నవంబర్ 17 (ప్రభాత ఉదయం):** తెలంగాణ గురుకులాల్లో ఫుడ్ పాయిజన్లు, ఆత్మహత్యలతో మరణ మృదంగం మోగుతున్నదని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. గురుకులాల్లో విద్యార్థులు వరుసగా ప్రాణాలు కోల్పోతున్నా.. ప్రభుత్వం మొద్దు నిద్ర వీడకపోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. ఒక్కరు కాదు, ఇద్దరు కాదు, గడిచిన 11 నెలల కాంగ్రెస్ పాలనలో 42 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయిన దుస్థితి ఏర్పడిందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటుతున్నాయి.. కానీ చేతలు మాత్రం గడప దాటడం లేదని హరీశ్‌రావు విమర్శించారు. గురుకులాల భోజనంలో నాణ్యత లేకుంటే జైలుకే అని బాలల దినోత్సవం నాడు సీఎం ప్రగల్భాలు పలకడం తప్ప.. ఎలాంటి కార్యచరణకు దిక్కులేదని అన్నారు. సంగారెడ్డి జిల్లా బీసీ బాలికల గురుకుల పాఠశాలలో నిన్న మరో విద్యార్థిని ఆత్మహత్య చేసుకోవడం కలచివేసిందన్నారు. ఎంతో భవిష్యత్తు కలిగిన విద్యార్థులు అర్ధాంతరంగా ప్రాణాలు కోల్పోతుంటే, వారిని కాపాడాల్సిన ప్రభుత్వం చోద్యం చూడటం శోచనీయమని పేర్కొన్నారు. ఈ చావులు ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే అని ఆరోపించారు. దీనికి సీఎం రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. వాంకిడిలో గురుకులంలో పాఠాలు వినాల్సిన విద్యార్థిని గత 17 రోజులుగా నిమ్స్‌లో వెంటిలేటర్‌పై కొట్టుమిట్టాడుతున్నదని హరీశ్‌రావు అన్నారు. దీనికి కారణం ఎవరని ప్రశ్నించారు. ఉన్నత స్థాయికి చేరుకొని

..మిగతా 2లో




### ఒక్కరు కాదు.. తెలంగాణకు

# ఇద్దరు సీఎంలు

## బండి సంజయ్

**సంగారెడ్డి, నవంబర్ 17 (ప్రభాత ఉదయం):** లగచర్ల ఫార్మాసిటీకి తాము వ్యతిరేకం కాదని, అయితే రైతులకు అన్యాయం జరగకుండా చూడాలని కేంద్రహోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కోరారు. సంగారెడ్డిలో ఆదివారం(నవంబర్17) బండి సంజయ్ ఈ మేరకు మీడియాతో మాట్లాడారు. 'రైతులకు అన్యాయం జరగకుండా చూడాలి. రైతుల గురించి ఆలోచించకుండా దౌర్జన్యం చేయడానికి ఇది రాచరిక పాలనా? గతంలో బీఆర్ఎస్ కూడా ఇలానే చేసింది. కలెక్టర్‌పై దాడి అనేది దారుణం. రైతులు కలెక్టర్‌పై దాడి చేయలేదు. ఈ దాడి వెనుక కేటీఆర్,బీఆర్ఎస్ నేతలు ఉన్నారని కాంగ్రెస్ చెప్పింది. అయినా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు. ఇది ప్రభుత్వం చేతగానితనానికి నిదర్శనం. కేటీఆర్ నక్క వినయం ప్రదర్శించి అన్ని ఛానెళ్లకు ఇంటర్వ్యూ ఇచ్చారు. కేసీఆర్ కొడుకు నటసార్వభౌముడు. కేటీఆర్ ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ హైకమాండ్‌ను కలిశారు. గతంలో కాళేశ్వరం,ఫోన్ ట్యాపింగ్ కేసును ఇలానే నీరు గార్చారు. ఫోన్‌ట్యాపింగ్ అనేది సిరిసిల్ల కేంద్రంగా జరిగింది. కేటీఆర్‌కు తెలియకుండా ఇది జరుగుతుందా. అప్పుడు,ఇప్పుడు సీఎం కేటీఆరే. దీపావళి బాంబులు ఎక్కడికి పోయాయి. ఫార్ములా-ఈ కేసు,ధరణి కేసు,జన్వాడ ఫామ్ హౌస్ కేసు,డ్రగ్స్ కేసు ఇవన్నీ ఎక్కడికి పోయాయి. జనాలని,మీడియాని కాంగ్రెస్, బీఆర్ఎస్ వాళ్లను పిచోళ్ళు చేస్తున్నారు. తెలంగాణకు ఇద్దరు ముఖ్యమంత్రులు ఒకరు కేటీఆర్, ఇంకొకరు రేవంత్‌రెడ్డి'అని బండి సంజయ్ ఎద్దేవా చేశారు.



## ఘన వ్యర్థాల నిర్వహణకు 2016 నిబంధనలు అమలు చేయాల్సిందే: సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, నవంబర్ 17 (ప్రభాత ఉదయం):** దేశ రాజధాని ఢిల్లీలో ఘన వ్యర్థాల నిర్వహణపై సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్-2016 అమలులో ప్రభుత్వ ఏజెన్సీలన్నీ విఫలమయ్యాయంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. స్టేక్ హెూల్డర్లందరితో సమావేశం ఏర్పాటు చేసి ఈ అంశంపై చర్చించాలని సీఎస్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. ఢిల్లీలో 2016 నాటి నిబంధనలు సక్రమంగా అమలు చేయడం కీలకమని చెప్పింది. జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ అగస్తీన్ జార్జ్ మసీహ్ ధర్మాసనం ఈ నెల 11న జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. అధికారులంతారూ సమస్య పరిష్కారంపై ఏకతాటిపైకి రాలేదని..

..మిగతా 2లో



## భారత్ అరుదైన ఘనత

### హైపర్ సోనిక్ క్షిపణి పరీక్ష విజయవంతం

**న్యూఢిల్లీ, నవంబర్ 17 (ప్రభాత ఉదయం):** హైపర్ సోనిక్ క్షిపణి పరీక్ష విజయవంతమైంది. ఒడిశా తీరంలోని ఏపీజే అబ్దుల్ కలాం ద్వీపం నుంచి డీఆర్‌డీవో ఈ క్షిపణిని ఆదివారం ఉదయం విజయవంతంగా పరీక్షించింది. ఇది 1500 కిలోమీటర్లకు మించిన వివిధ పే లోడ్లను సునాయాసంగా లక్ష్యానికి తీసుకెళ్లగలదు. ఈ విషయాన్ని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రకటించారు. దీర్ఘ శ్రేణి హైపర్ సోనిక్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించడంతో భారత్ ఓ పెద్ద మైలు రాయిని దాటిందని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. ఈ చారిత్రక ఘట్టంతో అత్యాధునిక మిలటరీ టెక్నాలజీని సాధించిన అతి కొద్ది దేశఋూల జాబితాలో భారత్ కూడా చేరినట్లయ్యిందని వెల్లడించారు. ఈ మేరకు హైపర్ సోనిక్ క్షిపణి పరీక్షకు సంబంధించిన వీడియోను తన ట్విట్టర్ (ఎక్స్) ఖాతాలో పోస్టు చేశారు.

# ఫోటో షూట్ కోసమే మూసీ నిద్ర

### మూడు నెలలు బస చేయండని సవాల్.. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్, నవంబర్ 17 (ప్రభాత ఉదయం):** పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మూసీ ప్రాజెక్టు ఆపేందుకు బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కై కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఫోటో షూట్ కోసం మూసీ నిద్ర చేశారని అన్నారు. బస చేసే ముందు ఆ ప్రాంతంలో దోమల మందు, ఈగల మందు కొట్టారు.. మూడు నెలలు అక్కడ ఉంటే ప్రజల అవస్థలు తెలుస్తాయని పేర్కొన్నారు. మూసీ పక్కన మూడు నెలల బస చేయండని మా సీఎం సవాల్.. నేను కూడా వస్తాను. మీరు నేను ఇద్దరం కలసి మూడు నెలలు అక్కడ బస చేద్దాం రండి అని సవాల్ చేశారు. అక్కడి ప్రజలు అనారోగ్యాల పాలు అవుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ గ్రాఫ్ పడిన ప్రతీసారి కిషన్ రెడ్డి బయటకి వస్తారు.. బీఆర్ఎస్ ను ప్రొటెక్ట్ చేయడానికి కిషన్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఒక్కరోజు నిద్ర చేసి ఏం సాధించారని పీసీసీ చీఫ్ ప్రశ్నించారు. తెలంగాణ అభివృద్ధికి అందుకు అడ్డుపడుతున్నారు.. సబర్మతి రివర్ ఫ్రంట్‌కి ఒక న్యాయం.. మూసీ రివర్‌కి ఒక న్యాయమా..? అని ప్రశ్నించారు. మూసీ నిర్వాసితులకు డబుల్ బెడ్ రూమ్ ఇచ్చి ఆదుకుంటాం.. వారి

..మిగతా 2లో

## జైలుకు తమిళ నటి కస్తూరి.. ఈ నెల 29 వరకు రిమాండ్

**హైదరాబాద్, నవంబర్ 17 (ప్రభాత ఉదయం):** తమిళ నటి కస్తూరికి చెన్నైలోని ఎగ్మోర్ కోర్టు ఈ నెల 29 వరకు రిమాండ్ విధించింది. దీంతో పోలీసులు పుఝల్ సెంట్రల్ జైలుకు కస్తూరిని తరలించారు. నిన్న(శనివారం) రాత్రి హైదరాబాద్‌లో కస్తూరిని చెన్నై పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. తెలుగువారిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన కేసులో కస్తూరికి ఎగ్మోర్ కోర్టు రిమాండ్ విధించింది. బ్రాహ్మణుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని, అవమానితులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌తో నవంబర్ 4న చెన్నైలో నిరసన కార్యక్రమం జరిగింది. ఆ కార్యక్రమంలో నటి కస్తూరి అంతఃపురంలో సేవ చేసేందుకు వచ్చిన వారే

..మిగతా 2లో





### రాష్ట్ర ప్రభుత్వ పాలనపై ఏఐసీసీకి

# ఎందుకంత సంతృప్తి?

## టీపీసీసీపై మండిపడ్డ కేటీఆర్

**హైదరాబాద్, నవంబర్ 17 (ప్రభాత ఉదయం):** రాష్ట్ర ప్రభుత్వ పాలనపై ఏఐసీసీ సంతృప్తిగా ఉందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. నిజంగానే రాష్ట్ర పాలనపై ఏఐసీసీ సంతృప్తి చెందిందా అని ప్రశ్నించారు. అసలు రాష్ట్రంలో పాలన అనేది ఒకటి ఉంటే కదా..? ఇంతకంటే దిక్కుమాలిన ప్రకటన ఇంకోటి ఉంటదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంతకీ ఏఐసీసీకి అంత సంతృప్తి ఎందుకు అని కేటీఆర్ పలు ప్రశ్నలు ప్రశ్నించారు.? తెలంగాణ రైతులకు సంకెళ్లు వేసినందుకా ? అమాయకులైన అన్నదాతలను జైలులో పెట్టినందుకా ? కొడంగల్ లో బలవంతంగా భూములు గుంజుకున్నందుకా ? కొనుగోలు కేంద్రాల్లో రైతులను బలిపశువులను చేస్తున్నందుకా ?? మూసీ

..మిగతా 2లో

## సీఎం మాటలు కోటలు దాటుతున్నా.. చేతలు మాత్రం

# గడప దాటడం లేదు

మొదటి పేజీ తరువాయి...

తల్లిదండ్రుల కలను సాకారం చేయాలనుకున్న బాసరలో ట్రిపుల్ ఐటీ విద్యార్థిని బలవన్మరణానికి కారణం ఎవరని నిలదీశారు. సంగారెడ్డి బీసీ గురుకులంలో ఎంతో భవిష్యత్తు ఉన్న చిన్నారి ఆత్మహత్యకు కారణం ఎవరని అడిగారు. ఇలా చెప్పుకుంటూ పోతే, గురుకులాలలో గత 11 నెలల్లో సగటున నెలకు ముగ్గురు ప్రాణాలు కూలిపోతున్నారని.. ఈ మరణాలకు కారణం ఎవరని ప్రశ్నించారు. ప్రతిష్టాత్మకమైన బాసర ట్రిపుల్ ఐటీ లోనూ ఇదే దుస్థితి కొనసాగడం దురదృష్టకరమని హరీశ్‌రావు మండిపడ్డారు. ఘనత వహించిన కాంగ్రెస్ పాలనలో ముగ్గురు ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని.. ఈ మరణాలకు కారణం ఎవరని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పాలనలో దేశానికి రోల్ మోడల్‌గా నిలిచిన గురుకులాలు.. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో రోజురోజుకి దిగజారిపోతుండటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే గురుకులాలు నరకకూపాలుగా మారాయని అన్నారు. విద్యా శాఖతో పాటు సంక్షేమ శాఖ, గిరిజన శాఖ, మైనార్టీ శాఖలు నిర్వహణలో ముఖ్యమంత్రి నిర్లక్ష్యం, అభం శుభం తెలియని విద్యార్థుల పాలిట



శాపంగా మారిందని మండిపడ్డారు. స్వయంగా ముఖ్యమంత్రి నిర్వహించే శాఖల పరిస్థితే ఇలా ఉంటే.. ఇక మిగతా శాఖల పనితీరు గురించి చెప్పాల్సిన పనిలేదని హరీశ్‌రావు అన్నారు. ఇంకెంతమంది చిన్నారులు ప్రాణాలు కోల్పోవాలి ముఖ్యమంత్రి గారూ అని నిలదీశారు. ఇంకెప్పుడు మీ కార్యచరణ మొదలుపెట్టి విద్యార్థులను కాపాడుతారని ప్రశ్నించారు. ఈ చావులకు ప్రభుత్వం బాధ్యత వహించి, చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు 10 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.



## విశ్వసుందరిగా నిలిచిన డెన్మార్క్ బ్యూటీ

మొదటి పేజీ తరువాయి...

పోటీల్లో నైజీరియాకు చెందిన చిడిమ్మ అడెట్షినా మొదటి రన్నరప్‌గా నిలిచింది. మెక్సికోకు చెందిన మరియా ఫెర్నాండా బెల్‌ట్రాన్ రెండో రన్నరప్‌గా నిలిచింది. ఈ మిస్ యూనివర్స్ 2024 గ్రాండ్ ఫినాలేలో భారత్‌కు చెందిన రియా సింఘా కూడా పాల్గొంది. అయితే ఆమె టాప్ 30లోనే ఆగిపోయింది.

## ఫోటో షూట్ కోసమే మూసీ నిద్ర

మొదటి పేజీ తరువాయి...

పిల్లలకు విద్య అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. ప్రపంచంతో తెలంగాణ పోటీ పడుతుంది అనగానే.. వీళ్లకు భయం పట్టుకుందని అన్నారు. గుజరాత్‌ను ఎక్కడ తెలంగాణ వెనక వేస్తుందో అన్న భయం బీజేపీని వెంటాడుతుందని పేర్కొన్నారు. ప్రళయాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని హెచ్చరిస్తున్నారు.. ఒక్కరోజు నిద్రతో అక్కడి ప్రజల అవస్థలు ఏం తెలుసుకున్నారో చెప్పండని ప్రశ్నించారు. డీపీఆర్ వచ్చాక ఎక్కడ రిటర్నింగ్ వాల్ కట్టలో తెలుస్తుంది.. ఎవరికి అన్యాయం జరగకుండా చూసుకునే బాధ్యత తమ ప్రభుత్వందని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. పదేళ్లు తెలంగాణ అభివృద్ధి కుంటు పడింది.. అభివృద్ధిలో తెలంగాణ మార్పు చూస్తారు.. తెలంగాణ రైజింగ్ గా ముందుకు వెళ్తుందని తెలిపారు. మూసీ ప్రక్షాళన చేసి తీరుతామని పేర్కొన్నారు. కిషన్ రెడ్డి కాళ్ళకు సాక్సులు వేసుకొని నిద్రపోయారు.. అంటే అక్కడ ఎన్ని దోమలు ఉన్నాయో అర్థం అవుతుంది.. బీజేపీ, బీఆర్ఎస్ ఎవరికి ఆపద వచ్చినా ఒకరిని ఒకరు పరస్పరం ఆదుకుంటున్నారని పీసీసీ చీఫ్ తెలిపారు.



## మాట తప్పి చేతులెత్తేసిన రేవంత్

### మహారాష్ట్ర ప్రచారంలో పవర్ స్టార్ పంచులు!

**మహారాష్ట్ర, నవంబర్ 17 (ప్రభాత ఉదయం):** జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఎన్డీఏ అభ్యర్థుల తరఫున ఆయన ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ రోజు ఓ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతుండగా.. తెలంగాణ నుంచి వచ్చి స్థిరపడిన ప్రజలు ఆయనను పలకరించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. మీకు తెలుసు కదా తెలంగాణ అంటే నా గుండె ఎలా కొట్టుకుంటుందోనని అన్నారు. బండెనక బండి కట్టి పదహారు బండ్లు కట్టి తనకు ఇష్టమైన పాట అని గుర్తు చేశారు. తెలంగాణ పోరాటాల గడ్డ అని అన్నారు. అధికారంలోకి వస్తే మహిళలకు ప్రతీ నెల ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో మాట నిలబెట్టుకోలేకపోయిందని విమర్శించారు.

**బీజేపీ బందిపోటు ముఠా అంటూ రేవంత్ విమర్శలు..**

మరోవైపు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సైతం మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ తో పాటు మిత్రపక్షాల అభ్యర్థులను గెలిపించాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా.. మోదీ, అదానీపై ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. గుజరాత్ నుంచి ప్రధాని, అదానీ ముంబైను దోచుకోవడానికి వస్తున్నారంటూ ఆరోపించారు. బీజేపీ బందిపోటు ముఠాను తరిమికొట్టాలని మహారాష్ట్ర ఓటర్లకు పిలుపునిచ్చారు. బీజేపీ వెన్నుపోటు రాజకీయాలతో ప్రతిపక్ష ప్రభుత్వాలపై కుట్రలు చేస్తుందని ఆరోపించారు. అలాంటి బీజేపీని ఈ ఎన్నికల్లో పాతిపెట్టాలని పిలుపునిచ్చారు.

## కీలక ప్రాజెక్టులను గుజరాత్‌కు తరలించడం వల్లే మహారాష్ట్రలో ఉద్యోగాలు లేవు: ప్రియాంక గాంధీ

**మహారాష్ట్ర, నవంబర్ 17 (ప్రభాత ఉదయం):** మహారాష్ట్రలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ వాద్రా కేంద్ర ప్రభుత్వంపై ఘాటు విమర్శలు చేశారు. ఫాక్స్‌కాన్, ఎయిర్‌బస్ ప్రాజెక్టులను గుజరాత్‌కు తరలించడం వల్లే మహారాష్ట్ర యువతకు ఉద్యోగాలు లేకుండా పోయాయని ఆమె ఆరోపించారు. మహారాష్ట్రలో 2.5 లక్షలకు పైగా పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. యువత తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ, కొత్త విషయాలను నేర్చుకుంటున్నా కూడా రాష్ట్ర ప్రభుత్వం వారికి సరైన ఉద్యోగావకాశాలు కల్పించట్లేదని మండిపడ్డారు. యువతకు ఉద్యోగాలు ఇవ్వడంతో మహాయుతి ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందని దుయ్యబట్టారు. మహారాష్ట్రలో ఉన్న సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి మహాయుతి నాయకులు 'లడ్కీ బహిన్' వంటి పథకాలను తెరమీదకు తీసుకువస్తున్నారని ప్రియాంక ఆరోపించారు. ఇకనైనా ప్రజలు వారి మాయ మాటలను నమ్మకుండా అభివృద్ధి గురించి ఆలోచించాలని, ముఖ్యంగా మహిళలు డబ్బు కోసం కాకుండా మెరుగైన జీవితం కోసం ఓటు వేయాలని ప్రియాంక పిలుపునిచ్చారు. ప్రతిపక్ష మహా వికాస్ అఘాడి (ఎంవీఏ) అధికారంలోకి వస్తే, సోయాబీన్ పంటకు క్వింటాల్‌కు రూ.7,000 కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) ఇస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఐక్యంగా ఉంటే భద్రంగా ఉండొచ్చని బీజేపీ చేస్తున్న నినాదాలు పేద ప్రజల కోసం కాదని, పెద్ద పెద్ద వ్యాపారాలు చేస్తున్న వారి మిత్రులు ఐక్యంగా ఉండాలని ఆయన సూచిస్తున్నారని ప్రియాంక అన్నారు. ఆ పార్టీ ఎవరి అభివృద్ధి గురించి కృషి చేస్తున్నారో దేశం మొత్తానికి తెలుసని పేర్కొన్నారు. పదేళ్ల మోదీ పాలనలో రైతులు, కార్మికులు కాదు వ్యాపారవేత్తల పరిశ్రమలు భద్రంగా ఉన్నాయని అన్నారు. విమానాశ్రయాలు, ఓడరేవులు, దేశంలోని పలు ప్రధాన కంపెనీలు అదానీ ఆధీనంలో ఉన్నాయని, ప్రభుత్వ విధానాలు ఒక వ్యక్తికి అనుకూలంగా ఉండేలా మోదీ మార్పులు చేస్తున్నారని ప్రియాంక ఆరోపించారు. దేశానికి చెందిన ఆస్తులను ఒకరికి కేటాయించడానికి చూపించే నిబద్ధత యువతకు ఉద్యోగాలు కల్పించడంపై కూడా ఉండాలని సూచించారు. కాంగ్రెస్ హయాంలో రాజకీయ నాయకులు ప్రజలకు జవాబుదారీగా ఉండేవారని, కానీ ప్రస్తుత మోదీ సర్కార్ పాలనలో ఈ జవాబుదారీతనం ఏమాత్రం లేకుండా పోయిందని విమర్శించారు. ఎంవీఏ అధికారంలోకి వస్తే ఉద్యోగాల కల్పన, ప్రజల అభివృద్ధే లక్ష్యంగా పరిపాలన సాగిస్తామని హామీ ఇచ్చారు. నవంబర్ 20న జరగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు.

## జైలుకు తమిళ నటి కస్తూరి..

### ఈ నెల 29 వరకు రిమాండ్

మొదటి పేజీ తరువాయి...

తెలుగువాళ్లని వ్యాఖ్యానించడం వివాదాస్పదమైంది. ఈ సందర్భంలో తెలుగువారిపై చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పి ఆ మాటలు వెనక్కి తీసుకున్నానన్నారు. ఇక్కడ తెలుగు మాట్లాడేవారు అంతఃపురంలో రాజ మహిళలకు సేవ చేసేందుకు వచ్చారంటూ కామెంట్ చేయడంతో పలువురి నుంచి వ్యతిరేకత వచ్చింది. కస్తూరి వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు వచ్చాయి. కస్తూరి "తమిళుల మధ్య విభజన ద్వేషపూరిత రాజకీయాలకు పాల్పడే ద్రావిడ డయాస్పోరా మోసగాళ్ల ద్వంద్వ ప్రమాణాన్ని నిన్న నేను బయటపెట్టాను. డీఎంకే నాపై తెలుగు వ్యతిరేకులని దుష్ప్రచారం చేస్తూ నాపై దుష్ప్రచారం చేస్తోంది. నేను తెలుగువారికి వ్యతిరేకంగా మాట్లాడానంటూ ఫేక్ న్యూస్ ట్రెండ్ చేస్తున్నారు. బ్రాహ్మణ కమ్యూనిటీని వంటేరి అని పిలిచే వారు తమిళులేనా అని ప్రశ్నించాను. బ్రాహ్మణులపై ఇంత విద్వేషం ఎందుకు..వ్యక్తిగత దాడులను ఎదుర్కోలేక పోతున్నాను" అని ఆమె పేర్కొంది. కస్తూరి తెలుగువారిపై చేసిన వ్యాఖ్యలపై తమిళనాడులోని తెలుగుసంఘాలతో పాటు తెలంగాణ బీజేపీ కూడా అభ్యంతరం వ్యక్తం చేసింది. క్షమాపణలకు డిమాండ్ చేసింది. కస్తూరి క్షమాపణలు చెప్పినా తెలుగుసంఘాలు వెనక్కి తగ్గ లేదు. తమిళనాడువ్యాప్తంగా పలు జిల్లాల్లో పోలీసులకు తెలుగు సంఘాల నేతలు ఫిర్యాదు చేశారు.

## రాష్ట్ర ప్రభుత్వ పాలనపై ఏఐసీసీకి

# ఎందుకంత సంతృప్తి?

మొదటి పేజీ తరువాయి...

ప్రాజెక్టులో భాగంగా వేల ఇళ్ల కూల్చివేతకు సిద్ధమైనందుకా ?? హైడ్రా పేరిట పేద ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నందుకా ? ఏడాది కావస్తున్నా గ్యారెంటీ కార్డును పాతాళంలో పాతిపెట్టినందుకా ?? రెండు లక్షల ఉద్యోగాల హామీ అమలును గాలికి వదిలేసినందుకా ?? తెలంగాణ ప్రగతికి బ్రేకులు వేసి.. ఆర్థికంగా దివాలా తీయిస్తున్నందుకా ?? సంక్షేమానికి సమాధి కట్టి.. అభివృద్ధికి అడ్రస్ లేకుండా చేసినందుకా ?? తెలంగాణలోని సకల రంగాలను.. సబ్బండ వర్గాలను దగా చేసినందుకా.. మొత్తంగా తెలంగాణను ఆగం చేసినందుకా.. మీ అఖిల భారత కాంగ్రెస్ కమిటీకి అంతటి సంతృప్తి అని ప్రశ్నించారు. ఢిల్లీకి అందుతున్న వేల కోట్ల మూటలు చూసి మీరెంత మురిసిపోయినా.. మాటిచ్చి మోసం చేసిన ముఖ్యమంత్రిని.. గ్యారెంటీ కార్డు ఇచ్చి గారడీ చేసిన కాంగ్రెస్ పార్టీని చూసి, నాలుగు కోట్ల తెలంగాణ సమాజం మాత్రం రగిలిపోతోందని కేటీఆర్ అన్నారు. కనికరం లేని కాంగ్రెస్ పాలనకు కర్రుగాల్చి వాతపెడుతుందని మండిపడ్డారు.



## ఘన వ్యర్థాల నిర్వహణకు 2016 నిబంధనలు అమలు చేయాల్సిందే: సుప్రీంకోర్టు

మొదటి పేజీ తరువాయి...

2016 నాటి ఆదేశాల అమలుకు సంబంధించి గడువును చెప్పకపోతే.. తామే కఠినమైన ఆదేశాలు జారీ చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. నిబంధనలకు అనుగుణంగా కోర్టుకు నివేదిక సమర్పించాలని స్టేక్ హోల్డర్లను కోర్టు ఆదేశించింది. సమావేశం ఏర్పాటు చేసి అభిప్రాయాలను చెప్పేందుకు డిసెంబర్ 13 వరకు గడువు విధించింది. ఇతర కేసుల్లో మాదిరిగానే నిబంధనలు కాగితాలకే పరిమితమయ్యాయని పేర్కొంది. ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో నిబంధనలు అమలు చేయడంలో విఫలమైతే దేశంలోని ఇతర నగరాల్లో ఏం జరుగుతుందో ఊహించవచ్చని చెప్పింది. ఈ అంశంపై విచారణను డిసెంబర్ 16వ తేదీకి వాయిదా వేసింది. ఢిల్లీ, ఎన్‌సీఆర్ ప్రాంతంలో కాలుష్యంపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్నది. ఈ సందర్భంగా ఢిల్లీ ఎన్‌సీఆర్‌లో ఘన వ్యర్థాల నిర్వహణ అంశం ప్రస్తావనకు వచ్చింది. 2026 నాటికి దేశ రాజధానిలో ప్రతిరోజూ ఉత్పత్తి అయ్యే 11,000 టన్నుల ఘన వ్యర్థాలను ప్రాసెస్ చేసే సామర్థ్యాన్ని మించిపోతుందని ఢిల్లీ ఎండీసీ అక్టోబర్ 18న సుప్రీంకోర్టుకు తెలిపింది. జూలై 26న దేశ రాజధానిలో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నిబంధనలను సరిగ్గా అమలు చేయడంపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. ఢిల్లీలో ప్రతిరోజూ 3వేల టన్నులకు పైగా ఘన వ్యర్థాలు శుద్ధి కాకుండా మిగిలిపోతున్నాయని.. ఇది ప్రజారోగ్యంపై దుష్ప్రభావాలు చూపుతుందని పేర్కొంది. దేశ రాజధానిలో రోజుకు 11,000 టన్నులకు పైగా ఘన వ్యర్థాలు ఉత్పత్తి అవుతుండగా, ప్రాసెసింగ్ ప్లాంట్ల రోజువారీ సామర్థ్యం 8,073 టన్నులు ఉందంటూ సుప్రీం కోర్టు ఎండీసిని మందలించింది.

## రెండో రాజధానిగా వరంగల్

### మంత్రి కొండా సురేఖ



**వరంగల్, నవంబర్ 17 (ప్రభాత ఉదయం):** దుష్టపాలన అంతమొందించి ఏడాది పాలన సందర్భంగా విజయోత్సవ సభ నిర్వహిస్తున్నామని మంత్రి కొండా సురేఖ అన్నారు. హన్మకొండ ఆర్ట్స్ కళాశాల మైదానంలో సభ ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం మంత్రులు కొండా సురేఖ, సీతక్క మీడియాతో మాట్లాడారు. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా లక్ష మంది మహిళలతో విజయోత్సవ సభ నిర్వహిస్తున్నామని కొండా సురేఖ తెలిపారు. వరంగల్‌ను తెలంగాణకు రెండో రాజధాని కోసం అడుగులు పడుతున్నాయని ఆమె తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ అభివృద్ధిపై దృష్టి సారించారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసింది. గతంలో ఇక్కడ నిర్వహించిన రాహుల్ గాంధీ సభ విజయవంతమైంది. ఈ సభ కూడా విజయవంతం చేయాలి" అని కొండా సురేఖ పిలుపునిచ్చారు.



కాలనీ వాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

## కాలనీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజ్ గిరి, నవంబర్ 17(ప్రభాస్ ఉదయం) కాలనీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించటానికి కృషి చేస్తానని మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం నియోజకవర్గ పరిధిలోని మౌలాలి డివిజన్ పరిధిలోని సుధానగర్ మోడల్ కాలనీ , న్యూ వేంకటేశ్వర నగర్ , ద్వారకామాయి కాలనీ ఫేస్ 2 ఈ మూడు కాలనీల ప్రజల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర రెడ్డి పర్యటించారు.వక్ఫ్ బోర్డు రిజిస్ట్రేషన్ల నిలిపివేత కోరుతూ చేసిన ప్రకటనతో భయాందోళనకు గురైన ప్రజలకు నేనున్నానని ఎమ్మెల్యే భరిసానచ్చారు.దాదాపు ముప్పై ఏళ్ల క్రితం ఏర్పాటయిన కాలనీలు,బస్తీల నుండి అన్ని రకాల పన్నులు వసూలు చేస్తూ,పర్మిషన్లు ఇస్తూ ప్రభుత్వాలు అన్ని సౌకర్యాలు అనగా సి.సి.రోడ్డు, డ్రైనేజీ వ్యవస్థ, వీధిదీపాలు కరెంట్ మీటర్లు వంటి ప్రభుత్వ పరమైన సౌకర్యాలు కల్పించడం జరిగింది.ఇప్పుడు హఠాత్తుగా రిజిస్ట్రేషన్లు నిలిపివేయాలని వక్ఫ్ బోర్డు ప్రకటించడం ప్రభుత్వ అనాలోచిత చర్య అని, దీని పై అవసరమైతే ప్రజల పక్షాన నిలబడి సుప్రీం కోర్టుకు వెళ్లి ప్రజలకు న్యాయం జరిగేలా పోరాటం చేస్తామని, అన్నారు. న్యాయపరమైన పోరాటానికి ఒక్క పైసా కూడా ప్రజలు ఖర్చు చేయవద్దని, మొత్తం ఖర్చు ఎంతైనా తానే భరిస్తామని ఎమ్మెల్యే అన్నారు.చిత్తశుద్ధి తో ప్రజల కంటే తానే ముందుండి పోరాటం చేస్తున్న ఎమ్మెల్యే ఉండడం మా అదృష్టమని, ఎమ్మెల్యే తో మాట్లాడిన తరవాత మాకు చాలా ధైర్యం వచ్చిందని, ఏ ఒక్క నాయకుడు కూడా వక్ఫ్ బోర్డు సమస్యపై స్పందించలేదని ప్రజలు అంటున్నారు అన్నారు.ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు సుధనగర్ మోడల్ కాలనీ, న్యూ వేంకటేశ్వర నగర్ మరియు ద్వారకామాయి ఫేస్ 2 ప్రజలు భారీగా పాల్గొన్నారు



పర్యటనలో ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి స్వాగతం పలుకుతున్న కాలనీవాసులు

## బుద్వేల్ ఆదర్శ విద్యాలయంలో తెలంగాణ రాష్ట్ర

# జూనియర్ లంగాడి ఛాంపియన్‌షిప్ పోటీలు

బుద్వేల్, నవంబరు 17(ప్రభాత ఉదయం): తెలంగాణ రాష్ట్ర లంగాడి అసోసియేషన్, రంగారెడ్డి జిల్లా లంగాడి అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర జూనియర్ లంగాడి ఛాంపియన్షిప్ పోటీలు ఆదివారం బుద్వేల్ ఆదర్శ విద్యాలయ హై స్కూల్ లో జరిగాయి. ఈ పోటీలలో తెలంగాణలోని వివిధ జిల్లాల నుండి 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు . ఈ క్రీడలో ఎంపికైన క్రీడాకారులను జనవరి 9 నుండి 12 వరకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం విజయవాడలో జరుగుతున్న 14వ జాతీయస్థాయి జూనియర్ లంగాడి ఛాంపియన్షిప్ లో తెలంగాణ రాష్ట్రం తరఫున పాల్గొంటారని ఆ తెలంగాణ లంగాడి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమం ఆదర్శ విద్యాలయ ప్రధానోపాధ్యాయురాలు జి .సునంద విజయ్ కుమార్ మాట్లాడుతూ గెలిచిన వారందరికీ శు భాకాంక్షలు తెలియజేస్తూ, ఓడిన వాళ్ళు నిరాశపడకుండ విజయం కోసం కావలిసిన మెలుకువలు నేర్చుకొని జీవితం లో ముందుకు సాగాలన్నారు . అలాగే మీ తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలని సూచించారు. ముఖ్య అతిథిగా రాజేంద్ర నగర్ మండల రికగ్నైజ్డ్ ప్రైవేటు స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి. శరవణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ " లంగాడి ఆట ఆడలంటే చాలా మెలుకువలు నేర్చుకోవాలన్నారు . చాలా ఫిట్నెస్ అవసరం అని తెలిపారు. ఈ పోటీలను తిలకించడం చాలా సంతోషంగా ఉందన్నారు.



విజేతలకు బహుమతులు అందచేస్తున్న ముఖ్య అతిథిలు..


పోటీలను ప్రారంభిస్తున్న జి. సునంద విజయ్ కుమార్

**గెలుపొందిన జట్ల వివరాలు:**

బాలికల విభాగంలో మొదటి స్థానం కాటేదాన్ శాంతి నగర్ కు చెందిన రవీస్ బ్రిలియంట్ హై స్కూల్, రెండవ స్థానం స్ప్రింగ్ డేల్స్ స్కూల్, మూడవ స్థానం జడ్పీహెచ్ఎస్ వెల్జాల్, శంషాబాద్ ట్రినిటీ మాడల్ హై స్కూల్లు ఉన్నా యన్నారు.

బాలుర విభాగంలో మొదటి స్థానం రవిస్ బ్రిలియంట్ , రెండవ స్థానం జెడ్ పి హెచ్ ఎస్ వెల్జాల్, మూడవ స్థానం ఆదర్శ విద్యాలయ బుద్వేల్, నాగర్ కర్నూలు జిల్లా విద్యార్థులు గెలుపొందారన్నారు. ఈ కార్యక్రమంలో జి అమృతపాణి (ఉపాధ్యక్షులు) పాలాది పరమేష్ (జాయింట్ సెక్రటరీ) పోలే అంజయ్య (జాయింట్ సెక్రటరీ), రవీందర్, టెక్నికల్ అఫీషియల్స్ ఏ శ్రీనివాస్, ఏం మహేందర్, జి చైతన్య, జై సీతారాం,సిహెచ్ నర్సింలు, సిహెచ్ సురేష్,బి వినోద్, ఆకాష్, నవీన్, మహేశ్వరి పాల్గొన్నారు.


దేవుని వాక్యాన్ని వివరిస్తున్న రెవరెండ్ లాజర్.. శుభములు తెలుపుతున్న బ్రదర్ సత్యానందం

# దేవుడు స్వస్థ పరుచును

### దేవుడు ఆశీర్వదించెను : రెవరెండ్ లాజర్

బుద్వేల్, నవంబరు 17(ప్రభాత ఉదయం): యేసు క్రీస్తు గొప్ప దేవుడని ఆయనను నమ్ముకున్న వారికి ఆయన సమీపంగా ఉండీ మేలు చేసే దేవుడని అమలాపురం తాటిపాక కు చెందిన రెవరెండ్ లాజర్ అన్నారు. రాజేంద్రనగర్ మన్నా చర్చిలో ఆదివారం జరిగిన ఆరాధనలో అయన బైబిల్ సందేశాలను అందజేశారు. మానవుడు పుట్టినప్పుడు ఏమి తీసుకురాలేదని, మనం దేవునిలో నిద్రించినప్పుడు ఏమీ తీసుకుపోలేమని అన్నారు. యోబు దేవుని పట్ల నమ్మకంగా ఉండటం తో ఆయన పోగొట్టుకున్నవన్ని పొందుకున్నాడన్నారు. ప్రతి ఒక్కరు ఆయన పై ఆధారపడి జీవించే వారిగా ఉండాలన్నారు. మానవుడు ఎమై ఉన్నాడో అది దేవుని కృప అన్నారు. 1972 లో రెవరెండ్ జాన్ మోజెస్ తల్లి దండ్రులు రెవరెండ్ సీహెచ్ ప్రభుదాస్, సిస్టర్ కృపారత్నం లు అమలాపురం పాలగుమ్మి ప్రాంతానికి సేవ నిమిత్తం వచ్చారన్నారు. ఆ సమయం లో జాన్ మోజెస్ చిన్న వాడని, ఆయనను ఎత్తు కొని ఆడించానన్నారు. జాన్ మోజెస్ కు బాగాలేదంటే ఎంతో బాధ వేసిందన్నారు. ఆయన కోసం ఎంతగానో ప్రార్థించామన్నారు. దేవుని సేవ చేసే వారిని ఆయన కాపాడే వాడని గుర్తు చేశారు. బెల్లం పల్లి ప్రాంతానికి చెందిన బ్రదర్ సత్యానందం మాట్లాడుతు, మన జీవితం లో ఏది చేసిన ఆయన మహిమ కొరకే చేస్తాడని అనుకోవాలన్నారు. రెవరెండ్ జాన్ మోజెస్ జీవితంలో దేవుడు గొప్ప కార్యములు చేశాడని అన్నారు. దేవునికి మహిమ చెల్లిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా రెవరెండ్ జాన్ మోజెస్ తల్లి సిస్టర్ కృపా రత్నం గ్రీటింగ్స్ ఛెప్పారు.



## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు టైకాన్ కేరళ సమ్మిట్ ఆహ్వానం

హైదరాబాద్, నవంబర్ 17 (ప్రభాత ఉదయం): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావును టైకాన్ కేరళ-2024 సమ్మిట్ ఆహ్వానించింది. డిసెంబర్ 4, 5 తేదీల్లో కోచీలోని గ్రాండ్ హయత్ హోటల్ వేదికగా 13వ ది ఇండస్ ఎంటర్‌ప్రెన్యూర్స్ కాన్ఫరెన్స్ సమ్మిట్ జరుగనున్నది. ఈ సమ్మిట్‌కు వివిధ రంగాలకు చెందిన కంపెనీల సీఈవోలు, స్టార్టప్స్ వ్యవస్థాపకులు, పరిశ్రమల నిపుణులు వెయ్యిమందికిపైగా హాజరవనున్నారు. 'మిషన్ 2030-ట్రాన్స్‌ఫార్మింగ్ కేరళ' థీమ్‌తో సమ్మిట్ జరుగనున్నది. డిసెంబర్ 5న సాయంత్రం జరిగే సమ్మిట్ ముగింపు వేడుకలకు హాజరు కావాలని జాకబ్ జోయ్, టైకాన్ చైర్మన్ వివేక్ కృష్ణగోవింద్ కేటీఆర్‌కు ఆహ్వానం పలికారు.


పూజలో పాల్గొన్న భక్తులు

## హైదర్‌గూడ శ్రీ పోచమ్మ దేవాలయంలో ఘనంగా శంకు పూజ

బుద్వేల్, నవంబరు 17(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ డివిజన్ లోని హైదర్ గూడ శ్రీ పోచమ్మ దేవాలయంలో ఆదివారం శంకు పూజ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. వేద పండితుల మంత్రోచ్ఛరన ల మధ్య దేవాలయ పునర్నిర్మాణని కి సంబంధించిన శంకు పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ పూజలో పోచమ్మ దేవాలయం అధ్యక్షుడు సోమవారం రాజ్ కుమార్, గోదల భాస్కర్, సోమవారం రవీందర్, గోదల చంద్రయ్య, మద్దూరి శివశంకర్, కొత్తూరు మల్లేష్, మద్దూరి బాలసుబ్రమణ్యం, మద్దూరి బాల మురళీకృష్ణ, శ్రీకాంత్, చిత్తారి, సోమవారం శీను, మద్దూరు గోపాల్, మహేందర్, బస్తివాసులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



టీడీపీ సభ్యత్వం ఇస్తున్న సామ భూపాల్ రెడ్డి

## మూసీ బాధితుల నివాసాలలో ఒక రోజు నిద్ర చేసిన బీజేపీ నాయకులు

### మీకు బీజేపీ అండగా ఉంటుందని భరోసా కల్పించి ధైర్యం చెప్పిన నాయకులు

బుద్వేల్, నవంబరు16(ప్రభాత ఉదయం): మూసీ బాధితులకు బీజేపీ అండ అనే నినాదంతో శనివారం ఆ పార్టీ రాష్ట్ర స్థాయి నాయకులు మూసీ పరివాహక ప్రాంతాలలో ఒక రోజు నిద్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అందులో బాగంగా హైదర్ గూడ మూసీ పరివాహక ప్రాంతం లో సత్తిరెడ్డి నివాసంలో మాజీ ఎమ్మెల్సీ కె.జనార్దన్ రెడ్డి అత్తాపూర్ టీకేఆర్ నగర్ లో కొండల్ రెడ్డి నివాసంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజుల ప్రేమేందర్ రెడ్డిలు. శనివారం రాత్రి బస చేశారు. మూసీ బాదితులకు అండగా నిలిచి పేదలకు, మధ్యతరగతి ప్రజలకు నిలువ నీడ లేకుం ఈ చేయాలనుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి కి బుద్ధి చెబుతాం అని హెచ్చరించారు.

**హైదర్ గూడ లో ....**

హైదర్ గూడ కు సాయంత్రం 6గంటలకే చేరుకున్న మాజీ శాసన మండలి సభ్యులు కె.జనార్ధన్ రెడ్డి మూసీ బఫర్ జోన్ లో పోతాయని మార్కింగ్ చేసిన అపార్ట్మెంట్లు, నివాసాల యజమానులతో మాట్లాడి దైర్యం చెప్పారు. బీజేపీ కరపత్రాలను పంపిణీ చేసి మీకు బీజేపీ అం డగా ఉంటుందని భరోసా కల్పించారు. ఆయన వెంట రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు బొక్క నర్సింహ్మారెడ్డి, రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బీజేపీ ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిన, మైలార్ దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర నాయకులు టి.అంజన్ కుమార్ గౌడ్, కాడెం సుదాకర్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం.కొమురయ్య, రాజేంద్రనగర్ నియోజకవర్గం కన్వీనర్ పి.మల్లేశ్ యాదవ్, రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిది రాచూరి రాజశేఖర్, బీజేపీ మూసి పరిరక్షణ సమితి చైర్మన్ ఎస్.జయానందరెడ్డి, ఒబీసీ మోర్చా రంగారెడ్డి జిల్లా నాయకుడు ఎన్ జగన్ లు పాల్గొనారు.

**అత్తాపూర్ లో.....**

అత్తాపూర్ టీకేఆర్ నగర్ లో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి కొండల్ రెడ్డి నివాసంలో బస చేశారు. అంతకు ముందు ఆయన బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై. శ్రీదర్, తదితరులతో కలసి ఇంటింటికి వెళ్లి బాదితులకు భరోసా కల్పించారు. ఎట్టి పరిస్థితులలో మూసీ బఫర్ జోన్ లో ఉన్న నివాసాలను కూల్చనీయం అని గుర్తు చేశారు. సంవత్సరాల తరబడి నివాసం ఉంటున్న వారి ఇళ్లను కూలుస్తామంటే చూస్తు కూర్చునేది లేదన్నారు. ఇంకా డీపీఆర్ కూడా సిద్ధం కాని ప్రాజెక్టుకు లక్షన్నర కోట్ల బడ్జెట్ అనడంలో మతలబు ఏంటని ప్రశ్నించారు. మూసీలో చేరుతున్న డ్రైనేజీనీరు, పారిశ్రామిక వ్యర్థాలను ఆపకుండ పేదల ఇండ్లను కూలగొడతామంటే ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు. గత ముఖ్య మంత్రి కేసీఆర్ కాళేశ్వరం పేరుతో లక్ష కోట్లు దోచుకున్నారని , ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ ప్రక్షాలన పేరుతో లక్షన్నర కోట్ల పేరుతో అవినీతి కి తెరలేపాడన్నారు. కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై. శ్రీదర్, నాయకులు శేగూరి వేణుగోపాలరెడ్డి, పనుపుల సందివ్ ముదిరాజ్, మల్లేశ్ చారి, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 19న కోనేటి ప్రార్థన మందిరంలో రాజేంద్రనగర్ పాస్టర్ల సదస్సు

బుద్వేల్, నవంబరు 17(ప్రభాత ఉదయం): ఈ నెల 19న బుద్వేల్ క్రీస్తుగుట్ట లో గల కోనేటి ప్రార్థన మందిరంలో రాజేంద్ర నగర్ పాస్టర్ల సదస్సు జరగనుంది. రాజేంద్రనగర్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆద్వర్యంలో కోనేటి ప్రార్థన మందిరం నిర్వాహకురాలు పాస్టర్ యేసు మణి ఆద్వర్యంలో ఈ సదస్సు నిర్వహిస్తున్నారు. ఉదయం 10 :30 గంటలకు ఈ సదస్సు ప్రారంభమౌతుంది. ఈ సదస్సులో క్రైస్తవ ఆద్యాత్మిక గురువు రెవరెండ్ ఆర్ ప్రియా సాగర్ బైబిల్ సందేశాలను అందచేయనున్నారని రాజేంద్రనగర్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవరెండ్ కె. సుందర్ పాల్ ఓ ప్రకటన లో తెలిపారు. రాజేంద్రనగర్ కు చెందిన దైవ సేవకులందరు పాల్గొని దెవుని ఆశీర్వాదాలు పొందుకోవాలన్నారు.



రెవరెండ్ ఆర్. ప్రియా సాగర్

## రాజేంద్రనగర్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం

బుద్వేల్, నవంబరు 17(ప్రభాత ఉదయం) టీడీపీ రాజేంద్రనగర్ నియోజక వర్గం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం పార్టీ సభ్యత్వ కార్యక్రమం నిర్వహించారు. సభ్యత్వం తీసుకుంటే రూ.2 లక్షల ఇన్సూరెన్స్ ఉంది అని వచ్చిన ప్రతి తెలుగుదేశం కార్యకర్తకు నాయకులకు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సామ భూపాల్ రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తానని , మూడెకరాల భూమి ఇస్తానని పేద ప్రజలను మోసం చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా బీజేపీ పార్టీ కరెంట్ చార్జీలను, గ్యాస్ సిలిండర్ ధరలను పెంచి పేద ప్రజలపై భారం మోపడం జరిగిందన్నారు. ఈ విధంగా ప్రజలను మోసం చేస్తూ అధికారంలో ఉన్న ప్పుడు బీఆర్ఎస్ నేడు బీజేపీ పార్టీలు ప్రజలను మోసం చేస్తూ కాలం గడుపుతున్నారని తెలపడం జరిగింది . త్వరలో అధికార పార్టీలు మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు సుభాష్ యాదవ్ పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు అశోక్, గోపాల్ రెడ్డి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డిసెంబరు 1న జరుగనున్న మాలల సభను విజయవంతం చేయాలి

బుద్వేల్, నవంబరు 17(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ లైబ్రరీ ప్రాంగణంలో ఆదివారం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక కమిటీ చైర్మన్ మన్నె శ్రీధర్ ఆద్వర్యంలో మాలల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మన్నె శ్రీధర్ మాట్లాడుతూ, డిసెంబర్ 1, 2024 ఆదివారం మధ్యాహ్నం 12.00 గంటలకు సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్స్, మైదానంలో దళితుల మధ్యలో విభేదాలు చిచ్చుపెట్టే విధంగా ఎస్సీ వర్గీకరణ చేసి దళితులకు. అన్యాయం జరిగే విధంగా చేస్తున్నటువంటి కార్యక్రమానికి వ్యతిరేకంగా రాష్ట్రంలో ఉన్నటువంటి మాల సంఘాలన్నీ కలిసి "మాలల సింహగర్జన" అని బహిరంగ సభని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు . అందులో భాగంగా ఆదివారం రాజేంద్రనగర్ నియోజకవర్గం ఉన్నటువంటి మాల కులస్తులు , స్థానిక పంచాయతీ, కమిటీ పెద్దలు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, అంబేద్కర్ యువసేన అందరూ కూడా కలిసి ప్రతి ఇంటికి చేరుకొని జరగబోయే మాలల సింహగర్జన సభని జయప్రదం చేయాలని చెప్పేసి కరపత్రం అందించడం జరిగిందన్నారు . ఈ మాలల సింహగర్జన కార్యక్రమానికి అందరూ కూడా విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు . ఈ కార్యక్రమం లో బలవంతరావు , పచ్చ శ్రీనివాసులు, వీరన్న, గొడుగు సంజీవ, పచ్చ నర్సింగ్ రావు పంబల రాజు ,పచ్చ అనిత, వేమువందనం, పత్యారా రాజు, దాసరి రమేష్, శ్రీశైలం, ఎస్ మద్దెల శంకర్, పెంటయ్య, పెండ్యాల శ్రీకాంత్, గొడుగు నర్సింగ్ రావు, పాలమాకుల రాజు, మురళి ,గణేష్, నర్సింగరావు, పెండ్యాల రవీందర్, కార్తీక్ మోహన్, మురళి, అశోక్, మల్కారం రాములు, వేణు, పత్యార నరసింహ, శ్రీరాములు, కృష్ణ, రమేష్, వెంకటేష్, పచ్చ భాస్కర్ , పత్యారా నరసింహ, బి భరత్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న మాల సంఘాల నాయకులు

# గగన్ పహాడ్‌లోని సత్యం శివం సుందరం గోశాలలో ఘనంగా మహా అన్నకూట్ మహోత్సవ్

రాజేంద్రనగర్, నవంబరు 17(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని గగన్ పహాడ్ లో గల సత్యం శివం సుందరం గోచాలలో మహా అన్నకూట్ మహోత్సవ్ ఆదివారం ఘనంగా జరిగింది. మహా అన్నకూట్ మహోత్సవ్ దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద, భారతదేశంలోనే ఉత్తమంగా నిర్వహించబడుతున్న గౌశాల సత్యం శివం సుందరం గౌ నివాస్‌లో నిర్వహించబడింది ధరమ్‌రాజ్ రాంఖా 84 సంవత్సరాల వయస్సులో ఉన్న వన్-మ్యాన్ ఆర్మీ ఇప్పటికీ అదే పాత ఉత్సాహంతో మరియు స్ఫూర్తితో ఆవులకు సేవ చేస్తున్నాడు మరియు 6000 పైగా ఆవులకు ఆశ్రయం కల్పించడమే కాకుండా వాటిని రాచరికంగా చూస్తాడు మరియు వాటికి గౌరవప్రదమైన జీవితాన్ని ఇస్తున్నాడు హైదరాబాద్, నవంబర్ 17, 2024....దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద మరియు భారతదేశంలోనే ఉత్తమంగా నిర్వహించబడుతున్న గౌశాల (ఆవు ఆశ్రయం) సత్యం శివం సుందరం గౌ నివాస్ నగరంలో గగన్‌పహాడ్‌లోని ఉమ్దా నగర్‌లో "మహా అన్నకూట్ మహోత్సవ్" నిర్వహించింది వేలాది మంది ఆవు ప్రేమికులు/జంతు ప్రేమికులు , భక్తులు రోజంతా ఈ వేడుక పాల్గొన్నారు అన్నకూట్ పండుగను కొత్త ఆరంభంగా జరుపుకుంటారు. 'అన్నకూట్' యొక్క సాహిత్యపరమైన అర్థం "ఆహార పర్వతం". ఇది దేవునికి ఆహార నైవేద్యాన్ని దానిని తయారు చేయడంలో ఉన్న ప్రేమ మరియు భక్తిని సూచిస్తుంది. ఎంతో ప్రేమతో, భక్తితో తయారుచేసిన అనేక రకాల ఆహార పదార్థాలను భగవంతుడికి సమర్పించారు. ఏ



గోశాలలో జరిగిన అన్న కూట్‌లో గోమాతకు దాన తినిపిస్తున్న దంపతులు



గోశాల సందర్శకులతో వ్యవస్థాపకులు ధర్మరాజ్ రాంకా

సందర్భంగా పండిట్ శ్రీ హరిశ్చంద్రజీ కులకర్ణి మహాలక్ష్మీ పంచకుండియ మహాయజ్ఞం నిర్వహించారు, శ్రీ అనిరుద్ధ్జీ మధురమైన భజనలు ఆలపించారు. గోశాలను 24 సంవత్సరాల క్రితం 84 ఏళ్ల ధరమ్‌రాజ్ రాంఖా స్థాపించారు. నగల వ్యాపారానికి స్వస్తి పలికి , గోవుల సంరక్షణకు తన జీవితాన్ని అంకితం చేశారు. ఇది 8 ఎకరాల స్థలంలో ఉన్న 6000 కంటే ఎక్కువ ఆవులు, దూడలు , ఎద్దులకు (అన్నీ కబేళాల నుండి రక్షించబడ్డాయి) ఆశ్రయం కల్పిస్తుంది, 80,000 చదరపు అడుగుల ఆర్ సి సి షెడ్‌లలో ఈ ఆవులు ఉన్నాయి. దీనికి రెండు గౌశాలలు ఉన్నాయి- గగన్‌పహాడ్‌లో సత్యం శివం సుందరం గౌ నివాస్ మరియు బుర్జుగడ్డ వద్ద సత్యం శివం సుందరం గౌకేంద్ర. ఇక్కడి గోవులకు రాజభోగాలు ఇస్తారు. వాటి పాలను దూడలకు వదిలివేస్తారు . ఆవు పేడను రైతులకు జీవ ఎరువుగా చాల సరసమైన ధరకు అందజేస్తారు.ఇది మొత్తం భారతదేశంలోనే ఉత్తమంగా నిర్వహించబడుతున్న ఆవు ఆశ్రయం. వీరి సంరక్షణకు 100 మందిని నియమించగా, నెలకు రూ.70 లక్షలు రన్నింగ్, మెయింటెయిన్‌కు వెచ్చిస్తున్నారు. 84 ఏళ్ల ధరమ్ రాజ్ రాంఖా ఒక వ్యక్తి సైన్యం, భారతదేశం యొక్క అత్యంత గౌరవనీయమైన జంతు గోవును రక్షించే లక్ష్యంతో, కబేళాల నుండి మృత్యువు దవడల నుండి రక్షించడం , రెండు గోశాలలను నడుపుతూ, గత 24 సంవత్సరాలుగా 6000 ఆవులకు ఆశ్రయం కల్పిస్తున్నారు. సూత్రప్రాయంగా, ధరమ్ రాజ్ రాంకా గత 24 సంవత్సరాలుగా పాదరక్షలు ధరించడం మానేశారు. చలికాలంలో సైతం పాదరక్షలు దహరించకుండా తిరుగుతూ ఉంటాడు, ఆటోలోనే ప్రయాణిస్తున్నాడు.

## హైదర్ గూడ శ్రీశ్రీశ్రీ పోచమ్మ దేవాలయంలో ఘనంగా శంకు పూజ

రాజేంద్రనగర్, నవంబరు 17(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ డివిజన్ లోని హైదర్గూడ శ్రీశ్రీశ్రీ పోచమ్మ దేవాలయంలో ఆదివారం శంకు పూజ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య దేవాలయ పునర్నిర్మాణమికి సంబంధించిన శంకు పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ పూజలో పోచమ్మ దేవాలయం అధ్యక్షుడు సోమారం రాజ్ కుమార్, గోదల భాస్కర్, సోమవారం రవీందర్, గోదల చంద్రయ్య, మద్దూరి శివశంకర్, కొత్తూరు మల్లేష్, మద్దూరి బాలసుబ్రమణ్యం, మద్దూరి బాల మురళీకృష్ణ, శ్రీకాంత్, చిత్తారి, సోమవారం శీను, మద్దూరు గోపాల్, మహేందర్, బస్తివాసులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



శ్రీ పోచమ్మ ఆలయంలో శంకు పూజ నిర్వహిస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులు

## పకడ్బందీగా గ్రూప్-3 పరీక్షలు: జిల్లా కలెక్టర్ సంతోష్

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 17(ప్రభాత ఉదయం)టీజీపీఎస్సీ గ్రూప్-3 పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు.ఆదివారం గద్వాల లోని ఎస్‌వీఎం డిగ్రీ అండ్ పీజీ కాలేజి, గవర్నమెంట్ ప్రాక్టిసింగ్ హై స్కూల్ కేంద్రాల్లో గ్రూప్ - 3 పరీక్ష నిర్వహణను జిల్లా ఎస్పీ శ్రీనివాస రావుతో కలిసి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాల్లో తరగతి గదులను పరిశీలించారు. పరీక్ష కేంద్రాల్లో ఎంత మంది అభ్యర్థులు హాజరైనారు, గైర్హాజరు ఆయన వారి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వారి ప్రశ్నాపత్రాల బుక్ లెట్స్, ఓఎంఆర్ షీట్స్ ను నిబంధనల ప్రకారం జాగ్రత్తగా సీల్ చేయాలన్నారు. పరీక్ష ప్రారంభానికి ముందే బయోమెట్రిక్ హాజరును పక్కాగా తీసుకున్నారో లేదోనని అడిగారు. ఏ ఒక్క అభ్యర్థి సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్ష హాల్లోకి తీసుకెళ్లకుండా పక్కాగా తనిఖీ చేసినట్లు అక్కడి అధికారులు కలెక్టర్ కు తెలిపారు. మొదటిరోజు ఉదయం జరిగిన గ్రూప్-3 పేపర్-1 జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్ పరీక్షకు జిల్లాలోని 25 పరీక్ష కేంద్రాల్లో 8,570 అభ్యర్థులకు గాను 4,789 అభ్యర్థులు పరీక్షకు(55.88%) మంది హాజరయ్యారని, 3781 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని తెలిపారు. అదే విధంగా మధ్యాహ్నం పేపర్-2 హిస్టరీ, పొలిటికల్ సైన్స్ అండ్ సొసైటీ పరీక్షకు జిల్లాలోని 25 పరీక్ష కేంద్రాల్లో 8,570 అభ్యర్థులకు గాను 4,785 అభ్యర్థులు పరీక్షకు(55.83%) మంది హాజరయ్యారని 3,785 మంది అభ్యర్థులు ఆబ్సెంట్ అయ్యారని కలెక్టర్ తెలిపారు. పరీక్షలను జిల్లా యంత్రాంగం పకడ్బందీగా, ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వర్తించినట్లు తెలిపారు.



గ్రూప్ 3 పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్, ఎస్ పి శ్రీనివాసరావు

## మహిళా సంఘం బలోపేతం లక్ష్యంగా కృషి చేయాలి

### ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఫైమిద.

బాలాపూర్, నవంబర్ 17(ప్రభాత ఉదయం) భారత జాతీయ మహిళా సమాఖ్య సభ్యత్వ నమోదు కార్యక్రమం మహిళా సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి బండ యాదమ్మ యాదవ్ ఆద్వర్యంలో బాలాపూర్ మండలం మీర్ పేటలో నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డిఫైమిద మాట్లాడుతూ.. రోజురోజుకు మహిళలపై హింస పెరుగుతుందని, పురుషాధిక్య సమాజంలో మహిళల పట్ల చిన్న చూపు చూడడం వల్ల సమాజంలో వివక్ష కొనసాగుతుందని మహిళల సమస్యల పరిష్కారం కోసం , మహిళల హక్కుల రక్షణ కోసం, భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం మహిళా సమాఖ్య బలోపేతం చేసి హక్కులకోసం పోరటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.



ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ సభ్యత్వ నమోదు చేపడుతున్న మహిళలు

## గ్రూప్ 3 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్, జిల్లా ఎస్పిటి శ్రీనివాస రావు

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 17(ప్రభాత ఉదయం) గ్రూప్ 3 రాత పరీక్షలు జరుగుతున్న దృష్ట్యా ఆదివారం జిల్లా ఎస్పీ టీ.శ్రీనివాస్‌రావు, జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ తో కలిసి జిల్లా కేంద్రంలో గల పరీక్షా కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. పరీక్షా సరళిని, పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ను పరిశీలించారు. జిల్లా కేంద్రంలో గల ప్రాక్టిసింగ్ హై స్కూల్, ఎస్ విఎం డిగ్రీ కళాశాల పరీక్షా కేంద్రాలను సందర్శించారు. పరీక్షా జరుగుతున్న తీరు , అభ్యర్థుల హాజరు, తదితర వివరాలు పరీక్ష కేంద్ర సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట డిఎస్పి సత్యనారాయణ, పోలీస్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.



## నేడు శంషాబాద్‌లో విద్యుత్ సరఫరాలో అంతరాయం

శంషాబాద్, నవంబర్ 17(ప్రభాత ఉదయం) శంషాబాద్ లోని చిన్న గోల్కొండ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో వివిధ మరమ్మత్ ల నిమిత్తం సోమవారం సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ భాష తెలిపారు. ఈ సబ్ స్టేషన్ పరిధిలోని ప్రాంతాలైన చిన్న గోల్కొండ, పెద్ద గోల్కొండ, సంఘిగూడ, రషీద్ గూడ, హమీదుల్లా నగర్, పోశెట్టి గూడ, గొల్లపల్లి, బహదూర్ గూడ, లక్ష్మి తాండ, రాయికుంట ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.



## నేడు ప్రజావాణి రద్దు



గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 17(ప్రభాత ఉదయం) నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్ 3 పరీక్షలు నిర్వహించనున్నందున 18వ తేదీన సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు అందరూ గ్రూప్- 3 పరీక్షల నిర్వహణలో ఉంటారని అందువల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులు తీసుకొని దూర ప్రాంతాలను నుండి కలెక్టరేట్ కు వచ్చి అసౌకర్యానికి ఇబ్బంది పడకాకూడదని తెలిపారు.

## గ్రంథాలయంలో ఘనంగా కవి సమ్మేళనం

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 17(ప్రభాత ఉదయం)57వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఆదివారం గద్వాల గ్రంధాలయ శాఖ కార్యాలయంలో గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు అధ్యక్షతన కవి సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విశ్రాంత తెలుగు పండితులు రామ్మోహన్ రావు హాజరయ్యారు. ఈ కవి సమ్మేళనంలో... గ్రంథాలయ ప్రాముఖ్యత విశేషాలు గద్వాల వైభవం గూర్చి కవులు పద్య వచన కవిత పాట రూపాలలో గానం చేశారు. ఈ సందర్భంగా వారణాసి నాగేశ్వర చారి రచించబడిన శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత గ్రంధాన్ని గ్రంథాలయ జిల్లా చైర్మన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గద్వాల గ్రంథాలయంలో విద్యార్థుల అన్ని సౌకర్యాలు కల్పిస్తామని పోటీ పరీక్షలు రాసే విద్యార్థులకు అన్ని కాంపిటేటివ్ పుస్తకాలు అందుబాటులో ఉంచుతామని భవిష్యత్తులో ఇలాంటి కవి సమ్మేళనాలు ఘనంగా నిర్వహిస్తామని చైర్మన్ తెలిపారు. గద్వాల అంటేనే విద్వత్ అని పేరు ఆ పేరుకు తగ్గట్టుగా గద్వాలలో విద్యుత్ గద్వాలకు ఆ పేరు తిరిగి వచ్చేటట్లు చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ రామాంజనేయులు, జిల్లా సాహిత్య కళావేదిక అధ్యక్షులు వారణాసి నాగేశ్వర చారి మరియు ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, కవులు కిషోర్ కుమార్, అనిమి రెడ్డి, రాజేష్, మనోజ్ దోత్రే, షరీఫ్, గోసాయి వేణు, కుమారి మహేశ్వరి పాల్గొన్నారు.



## ఇంటింటా కొనసాగుతున్న సమగ్ర సర్వే

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 17(ప్రభాత ఉదయం)ధరూర్ మండలంలో ఇంటింటి సమగ్ర సర్వే ముమ్మరంగా కొనసాగుతుంది. అందులో భాగంగా ఎన్యుమరేటర్లు ఇళ్ల వద్దకు వెళ్లి ప్రత్యేకంగా వివరాలు సేకరిస్తున్నారు. ముందుగా హౌస్ స్టిక్ చేసి గుర్తించిన ఇళ్ల వద్దకు వెళ్లి సమగ్రంగా వివరాలు సేకరిస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం మండల వ్యాప్తంగా ఆయా గ్రామాలలో ఎన్యుమరేటర్ లు వివరాలు సేకరించారు. అందులో భాగంగా దరూర్ మండల కేంద్రం లో ఎన్యుమరేటర్ రేవతి ఆద్వర్యంలో వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఇంటింటా తిరిగి కుటుంబాలకు సంబందించిన సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులతో పాటు వివిధ వివరాలను పక్కాగా నమోదు చేసినట్లు వివరించారు. ఉద్యోగ, ఉపాధి, తదితర వివరాలను పక్కాగా నమోదు చేయడం జరుగుతుందన్నారు..



ధరూరు మండల కేంద్రంలో ఇంటింటా సర్వ వివరాలను సేకరిస్తున్న ఎన్యుమరేటర్ రేవతి

## సదర్ సందడి సక్సెస్...!

### సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

నందిగామ ,నవంబర్ 17 (ప్రభాత ఉదయం) యాదవుల సంస్కృతి సంప్రదాయానికి అద్దం పట్టే సదర్ ప్రదర్శనను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి సదర్ మహాసభ మండల అధ్యక్షులు కేశమోని శ్రీనివాస్ యాదవ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సదర్ సందడి వేడుకలకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు, ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి, పలువురు రాజకీయ ప్రముఖులకు, గ్రామస్తులకు,భారీ సంఖ్యలో పాల్గొని ఐక్యతను చాటిన యాదవ సోదరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ జర్నలిస్టుల దినోత్సవం పురస్కరించుకొని మండల జర్నలిస్టులను సన్మానించి సత్కరించారు.



మండల జర్నలిస్టులను సన్మానించిన సదర్ ఉత్సవ కమిటీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్



కుస్తీ పోటీల్లో విజేతలతో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

## కుస్తీ పోటీల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

### విజేతలకు ఫీల్డ్ అందజేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్, నవంబరు 17(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ డివిజన్ లో గల రాంబాగ్ గ్రౌండ్ లో సర్దార్ వల్లభాయ్ పటేల్ కుస్తీ పోటీలు ఘనంగా ఆదివారం జరిగిన ఈ కుస్తీ పోటీలకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ విజేతలకు బహుమతులు ప్రధానం ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



నూతన వధూవరులు కట్టా కౌశిక్ రెడ్డి, చంద్రిక లను ఆశీర్వదిస్తున్న నాయకులు

## ఘనంగా కట్టా కౌశిక్ రెడ్డి, చంద్రికా రెడ్డిల వివాహ రిసిప్షన్

హైదరాబాద్ (మన్నెగూడ), నవంబర్ 17(ప్రభాత ఉదయం) డీఎఫ్ఓ కట్టా దామోదర్ రెడ్డి, సునీత దంపతుల కుమారుడు కౌశిక్ రెడ్డి వివాహ రిసిప్షన్ ఆదివారం నగర శివారు మన్నెగూడ లోని వేద కన్వెన్షన్ లో ఘనంగా జరిగింది. ఈ రిసెప్షన్ వేడుకల్లో కొత్తకోట మండల సీనియర్ నాయకులు మూలమల్ల భీమ్ రెడ్డి, సాహెబ్ నగర్ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఏవి దినేష్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఎం యుగంధర్ రెడ్డి, విక్రమసింహారెడ్డి, లతోపాటు పలువురు పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.



బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ ప్రతిభ చూపిన కొత్తకోట విద్యార్థి

## బెల్ట్ సర్టిఫికెట్ అందించిన కరాటే పేరెంట్స్ అసోసియేషన్ సభ్యులు

కొత్తకోట, నవంబర్ 17(ప్రభాత ఉదయం)ఈరోజు కొత్తకోట పట్టణంలోని బాలికల ఉన్నంత పాఠశాల ఆవరణలో గాడ్స్ ఆన్ వారియర్స్ చోటు ఖాన్ కరాటే డు ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన బెల్టు గ్రేడింగ్ టెస్ట్ 40 మంది విద్యార్థి విద్యార్థులు పాల్గొని చక్కటి ప్రతిభ కనబరిచి బెల్ట్ సర్టిఫికెట్ సాధించారు వీరిలో బేసిక్ మూమెంట్స్ కతస్ కిక్ లిఫ్టింగ్ మరెన్నో విభాగాలలో చక్కటి ప్రతిభ కనబరిచి బెల్ట్ సర్టిఫికెట్ సాధించారు అని క్లబ్ ఫౌండర్ అబ్దుల్ నబీ తెలిపారు వీరిలో ఎల్లో బెల్ట్ 10 ఆరెంజ్ 8 , బ్లూ 8, మెరూన్ 8 సీనియర్ బ్రౌన్ 6 విద్యార్థులు బెల్ట్ సర్టిఫికెట్ సాధించారు ఈ విద్యార్థులను మన కరాటే అకాడమీ పేరెంట్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొని విద్యార్థులకు బెల్ట్ సర్టిఫికెట్ అందించి వారికి శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన కరాటే అకాడమీ విద్యార్థులు ఎస్ జి ఎఫ్ ఐ కరాటే ,వూషూ బాక్సింగ్ విభాగాలలో పాల్గొని రాష్ట్రస్థాయిలో పథకాలు సాధిస్తూ ఉన్నారని ఈ సంస్థ ఎంతోమంది విద్యార్థులను తయారు చేస్తూ వారి నైపుణ్యాన్ని వెలికితీస్తూ ఈ జిల్లాలో మంచి పేరు తీసుకురావడం మన సంస్థకు గర్వకారణం అని వారు తెలియజేస్తూ మాస్టర్లను ప్రత్యేకంగా అభినందించారు క్లబ్ సీనియర్ కరాటే మాస్టర్స్ ఎస్ వెంకటేష్ రఫీ ఖాద్రి ఇఫ్తార్ జాఫర్ సాదిక్ జి హరీష్ యాదవ్ ఇంతియాజ్ మంజునాథ్ పరమేష్ ఎండి రియాజ్ వడ్డే శివరాజ్ బి కురుమూర్తి యాదవ్ అంజి జే సుమ అనిత రెడ్డి మొహమ్మద్ జాంగిర్ విద్యార్థులను అభినందించారు.

## డిసెంబర్ 1 నుండి 5వ తేదీ వరకు బిజెపి పాదయాత్రలు

### జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 17(ప్రభాత ఉదయం) భారతీయ జనతా పార్టీ జోగులాంబ గద్వాల జిల్లా బిజెపి జిల్లా, రాష్ట్ర నాయకులకు ,బిజెపిసీనియర్ నాయకులకు, రైతులకు ,కార్మికులకు విద్యార్థులకు మేధావులకు, విద్యావంతులు భాగస్వాములు కావాలని బిజెపి జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి కోరారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజకవర్గాలలో డిసెంబర్ 1వ తేదీ నుండి 5వ తేదీ వరకు ప్రజా సమస్యలపై మండల స్థాయి నుండి పాదయాత్ర కార్యక్రమం ఉంటుంది . డిసెంబర్ 1వ తేదీన మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ పాదయాత్ర ప్రారంభిస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం కావస్తున్న ఆరు 6 గ్యారంటీలు అమలు చేయలేదని కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైంది. సగం మందికి కూడా రుణ మాఫీ చేయలేదు.42లక్షల మందికి అన్నారు కేవలం 22 వేల మందికే రుణమాఫీ చేశారు .మహిళలకు మహాలక్ష్మి, గృహ, కల్యాణ లక్ష్మి అన్నారు కానీ నేటికి ఏ లక్ష్మిలేదు.. నిరుద్యోగులు భృతి ఇవ్వలేదు, కాలేజీ పిల్లలకు స్కూటీలు లేవు..రైతులకు 500 బోనస్ అని చెప్పి మోసం చేసారు..పండించిన ఏఒక్క గింజ కొనడం లేదు వారు చెప్పిన 500 బోనస్ రాలేదు..విద్య వైద్యం,రోడ్లు ఇలా అనేక ప్రజా సమస్యల పై భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర ఉంటుంది.. కావున ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పాదయాత్రలో రోజుకు 500మంది తగ్గకుండా పాల్గొనాలని బిజెవైఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ ఉంటుందని పాదయాత్ర చివరి రోజున గద్వాల నియోజకవర్గ కేంద్రంలో బహిరంగ సభ ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మీర్జాపూరం రామచంద్ర రెడ్డి , అసెంబ్లీ కో కన్వీనర్ రామాంజనేయులు ,పట్టణ అధ్యక్షుడు బండల వెంకట రాములు జిల్లా ఉపాధ్యక్షుడు కెకె రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు నాగేశ్వర్ రెడ్డి ,నల్లా రెడ్డి, అల్లంపూర్ ఈశ్వర్ తదితరులు ఉన్నారు..



Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.